

సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## బాధిత కుటుంబాలకు పరామర్శ

మహబూబాబాద్/ మహబూబాబాద్ రూరల్/కేసముద్రం/గూడూరు, ఫిబ్రవరి 7 : మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ బుధవారం పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహబూబాబాద్ మండలం మొట్లతండా సర్పంచ్ సుమన్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల నాయకులు తేళ్ల శ్రీను, నాయి ని రంజిత్ కుమార్, లునావత్ అశోక్‌నాయక్, నర్సింగ వెంకన్న, కృష్ణ, బాలునాయక్ పాల్గొన్నారు. కేసముద్రం మండలం ఉప్పరపల్లికి చెందిన బండారు జనార్ధన్, బత్తిని బుచ్చయ్య, మెండె సత్తయ్య ఇటీవల మృతిచెందగా కుటుంబ సభ్యులను శంకర్‌నాయక్ పరామర్శించారు. జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నీలం దుర్గేశ్, నజీర్ అహ్మద్, కముటం శ్రీనివాస్, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, గుగులోత్ వీరునాయక్, శ్రీరామోజు మహేశ్వరాచారి, బానోత్ వెంకన్న, కొమ్ము రాహుల్, సంకు శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు. గూడూరు మండలంలోని జమాండ్లపల్లిలో ఆటోను కారు ఢీకొట్టిన ప్రమాదంలో చిన్న ఎల్లాపురం గ్రామ పరిధి హాంతండాకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోగా వారి కుటుంబాన్ని శంకర్‌నాయక్ పరమార్శించారు. రూ.10వేల ఆర్థిక సాయం అందించి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని సీనియర్ విలేకరి చిలువుల సారంగబాబు భార్య శోభ అనారోగ్యంతో వారం రోజుల క్రితం చనిపోగా పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, ఉపాధ్యక్షుడు కాల్సాని వేణుమాధవ్‌రెడ్డి, నాయకులు మన్మోహన్‌రెడ్డి, కరాడ్‌సింగ్, అశోక్, బాలు, నాగరాజు, నర్సింహ, వీరన్న, ముత్యాలు, ఎల్లయ్య పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

అవగాహన కల్పిస్తున్న ఇనుగుర్తి ఎస్సై

మహబూబాబాద్ రూరల్/ఇనుగుర్తి, ఫిబ్రవరి 7 : సైబర్ నేరాలపై ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తి అవగాహన కలిగి ఉండాలని సైబర్‌క్రైమ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని అనంతారం ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్యాంక్ వివరాలను, ఓటీపీలను ఎవరికీ చెప్పొద్దన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ అమరావతి, సైబర్‌క్రైమ్ ఎస్సై కరుణాకర్, ఏఎస్సై రమేశ్, విజయ్‌కుమార్, మసూద పాల్గొన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో పోలీసులు యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. కేసముద్రం ఎస్సై ఎం వంశీధర్ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తుపదార్థాలు తీసుకునే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## కేసముద్రం మార్కెట్‌లో మిర్చి ధర రూ.23,059

కేసముద్రం, ఫిబ్రవరి 7: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం మిర్చి ధర ఈ ఏడాదికి రికార్డు స్థాయిలో పలికింది. మార్కెట్‌కు 2వేల బస్తాల మిర్చిని రైతులు విక్రయానికి తీసుకు వచ్చారు. మిర్చి క్వింటాల్‌కు గరిష్టంగా రూ. 23,059, కనిష్టంగా 10,311 పలికింది. గత ఏడాది ఇదే సీజన్‌లో మిర్చి క్వింటాల్‌కి రూ.25 వేలు పలికింది.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లీనర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

**WANTED**

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433

**WANTED HOSPITAL STAFF**

★ GNM నర్సులు, Lab Technicians అనుభవం గలవారు మరియు ఆయమ్మలు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm
NTW-0344

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**పోయినది**

నామ్‌దేవ్ మౌనిక, వయస్సు: 32, C/o. నామ్‌దేవ్ గణేష్, ఇం.నెం. 1-5-29, జమాబసిద్, కాజీపేట్, హనుమకొండ జిల్లా, తెలంగాణ స్టేట్. నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. W1546912, తేది: 25-01-2024 రోజున కాజీపేట నుండి ఫాతిమా నగర్ వెళ్ళే దారిలో పోయినది. కావున ఎవరికైనా దొరికినచో పైన తెలిపిన అడ్రసుకు తెలుపగలరు లేదా ఈ ఫోన్ నంబర్ 7386925757 కు తెలుపగలరు.

**CHANGE OF NAME**

I, KRUPAMMA KORLAPATI (Old Name), Residing at H.No.2-6-80, Shanthi Nagar, Circuit House Road, Nakkalagutta, Hanamkonda(M), Hanumakonda District-506001, Telangana State, have changed my name as **KORLAPATI BENJAMIN KRUPAMMA** (New Name) for all future purpose

**CHANGE OF NAME**

★ I, **G. VENKATA RAJA REDDY** (Old Name), **S/o. GANTA MOHAN REDDY,** R/o. H.No. 1-1-956, Siddartha Nagar, Kazipet, Hanamkonda Dist., T.S., Here by declare that I have Changed My Name to **GANTA VENKAT RAJI REDDY** (New Name)
NTW-0348

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565


# మంచంపట్టిన సాంబయ్యపల్లి

- 45 రోజులుగా విషజ్వరాలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న గ్రామస్తులు
- పట్టించుకోని ప్రభుత్వ వైద్యులు
- ప్రైవేట్ దవాఖానలను ఆశ్రయిస్తున్న రోగులు
- విషజ్వరాలతో ఇప్పటికే ఇద్దరి మృతి

సాంబయ్యపల్లి గ్రామం

గూడూరు, ఫిబ్రవరి 7: విషజ్వరాలతో ఊరంతా మంచం పట్టింది. నెలన్నర రోజులుగా గ్రాస్తులంతా దవాఖానల చుట్టూ తిరుగుతున్నారు. వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకుంటున్నా తగ్గలేదు. పిల్లల నుంచి పెద్దల వరకు అందరిదీ ఇదే స్థితి. అయినా ఇప్పటివరకు ప్ర భుత్వ వైద్యులు, అధికారులు, నాయకులు వచ్చిన పాపానపోవడంలేదని గ్రామస్తులు అంటున్నారు. మండలంలోని రాములుతండా గ్రామ పంచాయతీ పరిధి సాంబయ్యపల్లిలో 40 కుటుంబాలు జీవిస్తున్నాయి. వీరికి 45 రోజులుగా విషజ్వరాలు ప్రబలుతున్నాయి. జ్వరాలతో పాటు ప్లేట్‌లెట్స్ తగ్గడం, కాళ్లవాపు, మోకాళ్లు, నడుం నొప్పులు వంటి వాటితో ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు ప్రతి ఇంటిలో మంచంపట్టిన వారే ఉన్నారు. ఇంట్లో ఒకరికి జ్వరం వస్తే చాలు వారం, పది రోజుల్లో మరొకరు అనారోగ్యంతో మంచంపడుతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వ వైద్యులు పట్టించుకోక పోవడంతో కొందరు ప్రైవేట్ దవాఖానలను ఆశ్రయిస్తున్నారు. వీరికి రూ.40వేల నుంచి రూ.60వేల వరకు డబ్బులు ఖర్చవుతున్నాయి. జ్వరాలతో గ్రామంలో ఇద్దరు ప్రాణాలను కూడా వదిలారు.

### 20వేలు ఖర్చుచేసినా తగ్గలే..

పదిహేను రోజుల నుంచి జ్వరం వస్తున్నది. ప్రైవేట్ దవా ఖానకు వెళ్లిన. రూ. 20వేల వరకు ఖర్చయ్యింది. ఇంట్లో ఒకరి తర్వాత ఒకరికి జ్వరాలు వచ్చి కీళ్ల నొప్పులు, కాళ్ల నొప్పులు వస్తున్నాయి. ఇప్పటివరకు ఎవరూ వచ్చింది లేదు. చూసిందిలేదు. పూర్తిగా చేతకాకుండా ఉంది. నొప్పులతో లేచి నిలబడలేకపోతున్న.

- ఆకారపు రమ

### నాకు, చిన్నపిల్లలకూ జ్వరం వచ్చింది

గింత జ్వరాలు ఇంతవరకు ఎన్నడూ చూడలేదు. నా మన వడి దగ్గరి నుంచి నా వరకు ఇంట్లో అందిరికీ జ్వరా లు వచ్చాయి. చేతనవుతలేదు. పనిచేసుకోలేకపోతు న్నాం. పని చేసుకుంటేనే బతుకుతాం. డాక్టర్లు వచ్చి మం దులిస్తే బాగుండు. ఇప్పటికే వేలాది రూపాయలు ఖర్చు చేశాం.

- గుగులోత్ ఈర్య

## శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 7 : విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలని జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో జిల్లా స్థాయి చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా నుంచి 50 పాఠశాలలో 162 మంది విద్యార్థులు పాల్గొన్నారని పేర్కొన్నారు. పోయెట్రీ, పెయింటింగ్, ఉపన్యాసం, పాటల పోటీలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వచ్చిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, డీఆర్వీ సదయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సువార్త సభలకు తరలిన క్రైస్తవులు

డోర్నకల్, ఫిబ్రవరి 7: పట్టణంలో జీసస్ గ్రేస్ టైమ్స్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీ వ్యవస్థాపకుడు పాస్టర్ పీటర్ విజయ్ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రభుదాస్ సమక్షంలో నిర్వహిస్తున్న సువార్తసభలకు రెండోరోజు క్రైస్తవులు పెద్ద సంఖ్యలో తరలారు. బుధవారం పాస్టర్ పీటర్ విజయ్ ప్రసంగిస్తూ ప్రపంచనలు మూలల శాంతి సమాధానం కోల్పోయి, చీకటి అలుముకోవడానికి కారణం మానవుడు దేవుడి మార్గం విడిచి లోకాన్ని వెంబడించడమేనని చెప్పారు. పాస్టర్ జాన్ మార్క్ మాట్లాడుతూ తన జీవితంలో దేవుడు చేసిన గొప్ప కార్యాలను సాక్ష్యంగా చెప్పాడని పేర్కొన్నారు. పాల్గొన్న క్రైస్తవులకు ఎం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు భోజ న సౌకర్యం కల్పించారు. ఈ సభలకు గుండ్రాల సూరమ్మ కుటుంబ సభ్యులు సహకరించారు. పాస్టర్లు అబ్రహం, సామ్యూల్, యోహాను, మోహన్ రావు, భాస్కర్, సత్యం, ప్రభాకర్, బస్వయ్య, శ్రీను, జీవరత్నం, పవన్, తిమోతి పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలి

కేసముద్రం, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలో ప్రస్తుత గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరినందున నూతన భవనాన్ని నిర్మించాలని గ్రంథాలయ అధికారి చారి అభిషేక్ కోరారు. ఈమేరకు బుధవారం తహసీల్దార్ దామోదర్‌కు వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం భవనం వివేకానంద కమిటీ సభ్యుల పేర ఉన్నందున కొత్త గ్రంథాలయాన్ని నిర్మించుకోవాలని సూచిస్తున్నట్లు పేర్కొన్నారు.

## జయప్రదం చేయండి

కురవి, ఫిబ్రవరి 7: ఈనెల 15న లంబాడ గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా నాయకుడు మాలోత్ కిషన్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు బానోత్ దేవా నాయక్ అధ్యక్షతన జరిగింది. గిరిజన సంఘం నాయకులు బానోత్ దేవానాయక్, బానోత్ కిషన్‌నాయక్,చందునాయక్, రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

## మెపా మండల కమిటీ ఎన్నిక

రమేశ్

కేసముద్రం, ఫిబ్రవరి 7: ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) మండల కమిటీ అధ్యక్షుడిగా నారబోయిన రమేశ్‌ను ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పులి దేవేందర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. 60లక్షల జనాభా ఉన్న ముదిరాజ్‌లకు రిజర్వేషన్లలో అన్యాయం జరుగుతోందన్నారు. ముదిరాజ్‌లు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధాన కార్యదర్శిగా కొండ సురేశ్‌ను ఎన్నుకున్నారు.

## అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

కేసముద్రం, ఫిబ్రవరి 7: అంకితభావంతో పని చేస్తే గుర్తింపు వస్తుందని వైస్ ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి అన్నారు. తాళ్లపూసపల్లి ప్రభుత్వ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుడు విజయ్‌కుమార్ బదిలీపై వెళ్తుండగా బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా నవీన్‌రెడ్డి మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమన్నారు. ప్రధానోపాధ్యాయుడు కోట కనకయ్య, గ్రామస్తులు నరేటి కొమురయ్య, గొర్రె వెంకన్న, అల్లి అశోక్, వెంకన్న, దుబ్బ సుధాకర్, కాలేరు వెంకన్న, బండి అశోక్, ఆకుల రాజు తదితరులు ఉన్నారు.

# ప్లాస్టిక్ నివారణకు కృషి చేయాలి

- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ పోట్రో
- జిల్లాలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమ అవగాహన ర్యాలీలు

బయ్యారం: విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

బయ్యారం/ గూడూరు/ నర్సింహులపేట/ పెద్దవంగర/ నెల్లికుదురు/ తొర్రూరు / కురవి/ దంతాలపల్లి, ఫిబ్రవరి 7: ప్లాస్టిక్ నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) లెనిన్ వత్సల్ పోట్రో అన్నారు. మండలంలో బుధవారం ఆయన ఆకస్మికంగా పర్యటించారు. గంధంపల్లి ఆరోగ్య కేందాన్ని పరిశీలించి అందుతున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. జడ్పీఎస్ఎస్, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను తెలుసుకొని పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని చెప్పారు. అనంతరం కొత్తపేట జీపీని సందర్శించి గ్రామంలో ప్లాస్టిక్ నివారణ గురించి ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ, ఐకేపీ సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టేందుకు ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, సెక్రటరీ అలీ పాల్గొన్నారు. గూడూరు మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల విద్యార్థులతో పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో తహసీల్దార్, గూడూరు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి అశోక్‌కుమార్ మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగిస్తే రూ.10వేల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. హెచ్ఎం చీర భిక్షపతి, గ్రామ కార్యదర్శి భీమానాయక్, ఎంపీటీసీ కత్తి స్వామి, ఆశ, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. రూరల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. రూరల్ ఎస్సై దీపికారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బలరాతండా శివారులోని ఫారెస్ట్ భూమిని అధికారులు డోజర్‌తో చదును చేస్తున్నారు. ఈక్రమంలో బలరాంతండాకు చెందిన గుగులోత్ కిషన్, రమేశ్ వచ్చి ఫారెస్ట్ జమేదార్ నర్మదతో గొడవ పడి దూషించారన్నారు. జమేదార్ నర్మద ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దంతాలపల్లి: కుమ్మరికుంట్లలో నర్సరీని పరిశీలిస్తున్న డిప్యూటీ సీఈవో నర్మద

## సమ్మె నోటీసు అందజేత

డోర్నకల్/మరిపెడ, ఫిబ్రవరి 7: ఈనెల 16వ తేదీన నిర్వహించే దేశ వ్యాప్త సమ్మె నోటీసు సీఐటీయూ నాయకులు బుధవారం డోర్నకల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారికి అందజేశారు. నాయకులు డీ మల్లేశం, కే శ్రీనివాస్, నీలాదేవి, సంధ్యాకుమారి, కృష్ణవేణి, సుజాత పాల్గొన్నారు. మరిపెడ మున్సిపల్ కార్మికులు కమిషనర్ రాజుకు సమ్మె నోటీసు ఇచ్చారు. సంఘం నాయకుడు అర్జయ్య మాట్లాడుతూ 11వ పీఆర్‌సీ కమిషన్ సిఫారసును తక్షణమే అమలు చేయాలన్నారు.

## ఫారెస్ట్ అధికారులను దూషించిన వారిపై కేసు

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 7 : ఫారెస్ట్ అధికారులను దూషించిన వారిపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. రూరల్ ఎస్సై దీపికారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బలరాతండా శివారులోని ఫారెస్ట్ భూమిని అధికారులు డోజర్‌తో చదును చేస్తున్నారు. ఈక్రమంలో బలరాంతండాకు చెందిన గుగులోత్ కిషన్, రమేశ్ వచ్చి ఫారెస్ట్ జమేదార్ నర్మదతో గొడవ పడి దూషించారన్నారు. జమేదార్ నర్మద ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ బయ్యారం విద్యార్థుల ప్రతిభ

బయ్యారం, ఫిబ్రవరి 7: రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో బయ్యారం ఏకలవ్య విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈనెల 4 నుంచి 6వ తేదీ వరకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కరీంనగర్‌లో రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు నిర్వహించగా వివిధ విభాగాల్లో ఆరు పతకాలు సాధించారు. బీ కృష్ణకుమారి, మీరాబాయ్ గోల్డ్, అనూష, విద్యశ్రీ సిల్వర్, అభిలాష్ బ్రాంజ్ మెడల్స్ సాధించారు. అందులో కృష్ణకుమారి, మీరాబాయ్ ఈనెల 13 నుంచి 17 వరకు బిహార్‌లోని పాట్నాలో జరిగే జాతీయస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. వీరిని ప్రిన్సిపాల్ రవిబాబు, వైస్ ప్రిన్సిపాల్ గీత, పీఈటీ విజయనిర్మల అభినందించారు.

## 28వరకు ఓపెన్ స్కూల్ పరీక్ష గడువు

గూడూరు, ఫిబ్రవరి 7: ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించే ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు రాయాలనుకునే వారు పరీక్ష ఫీజు చెల్లించేందుకు ఈ నెల 12 వరకు ఫీజు చెల్లించవచ్చని గూడూరు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ భిక్షపతి, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ మహమూద్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. రూ.25 ఫైన్‌తో ఈ నెల 22 వరకు రూ.50 ఫైన్‌తో 28వ తేదీ వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

## దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ

దంతాలపల్లి, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలోని దివ్యాంగులకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. స్థానిక వ్యాపారి సేను రాజేశ్ గ్రామానికి చెందిన 15 మంది నిరుపేద దివ్యాంగులకు రెండు నెలలకు సరిపడ నిత్యావసరాల సరుకులను తండ్రి భిక్షమయ్య జ్ఞాపకార్థం బుధవారం అందజేశారు.

## రెండు ఇండ్లలో చోరీ

### ఆరు తులాల బంగారం, నగదు అపహరణ

సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్న నీరోలు ఎస్సై విజయ్‌రామ్ కుమార్

కురవి, ఫిబ్రవరి 7: మండలంలోని కురవి, నీరోలు పోలీస్‌స్టేషన్ పరిధి రెండు గ్రామాల్లో బుధవారం రెండు చోరీలు జరిగాయి. గుర్తుతెలియని వ్యక్తులు మోద్గులగూడెంలో కుంచం ఉప్పలయ్య ఇంటికి వేసి ఉన్న తాళాన్ని పగులగొట్టి బీరువాలో ఉన్న 5 తులాల బంగారం, రూ.2లక్షల నగదు అపహరించారు. ఇంటి యజమాని తెల్లవారుజామున వచ్చి చూసి పోలీసులకు సమాచారం అందించారు. నీరోలు ఎస్సై విజయ్ రామ్‌కుమార్ చేరుకుని దర్యాప్తు పరిశీలించారు. మండలంలోని అయ్యగారిపల్లిలో ఉస్తం సత్యనారాయణ ఇంట్లో తులం బంగారం, రూ.8వేల నగదు చోరీకి గురయ్యాయి. అతడి తండ్రి రెండు నెలల క్రితం చనిపోగా కీడు వచ్చిందని ఇంటికి దూరంగా గుడిసెలో ఉంటున్నాడు. తెల్లవారుజామున చోరీని గుర్తించిన యజమాని పోలీసులకు సమాచారం అందించగా కురవి ఎస్సై గోపి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## 'పల్స్ పోలియో' విజయవంతం చేయాలి

మహబూబాబాద్, ఫిబ్రవరి 7 : పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి అంబరీష అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, హెల్త్ సూపర్‌వైజర్లతో పోలియో చుక్కలు వేసే కార్యక్రమంపై ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో అధికారులందరూ పాల్గొనాలని ఆదేశించారు. 5 ఏళ్ల లోపు పిల్లందరి నీ గుర్తించాలని, హైరిస్క్ ప్రాంతాలను సైతం గుర్తించాలని, ఇటుక బట్టీలు, మైగ్రేషన్ పిల్లలకు కూడా పోలియో చుక్కలు వేయాలన్నారు. సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డేబోయిన శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ కేవీకే రాజు, ఈవో అరుణ్‌కుమార్, డీవీఎల్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

## బీజేపీ కార్పొరేట్, మత తత్వ విధానాలను వ్యతిరేకిద్దాం

డోర్నకల్, ఫిబ్రవరి 7: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, మత తత్వ విధానాలను వ్యతిరేకిద్దామని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పట్టణ కార్యదర్శి దాసరి మల్లేశం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కార్పొరేట్ పరం చేస్తోందన్నారు. కార్మిక హక్కులు పరిరక్షణకు ఈ నెల 16న జరగనున్న గ్రామీణ భారత్ బంద్ కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శెట్టి వెంకన్న, సీపీఎం మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు బోమ్మన అశోక్, బోయినపల్లి దేవేందర్, సైదులు పాల్గొన్నారు.

సమస్యలను పరిశీలిస్తున్న ఎంపీడీవో చలపతిరావు

## తోడేళ్లగూడెంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

డోర్నకల్, ఫిబ్రవరి 7: తోడేళ్లగూడెంలో బుధవారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో చలపతిరావు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామంలో తిరిగి సమస్యలను గుర్తించారు. ప్రభుత్వ పాఠశాలలు, వైకుంఠధామం, నర్సరీ, కంపోస్ట్ యార్డులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పంచాయతీ కార్యదర్శి సాయి తేజ, అంగన్ వాడీ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## గోటి తలంబ్రాల సేకరణ

మరిపెడ, ఫిబ్రవరి 7: భద్రాచలంలో శ్రీరామ నవమికి జరిగే సీతారామ కల్యాణ వేడుకల్లో వినియోగించే తలంబ్రాలను భక్తులు వరి నుంచి చేతిగోళ్ల తో ఒలుస్తూ తమ భక్తిని చాటుకున్నారు. మున్సిపల్ కేంద్రంలోని శ్రీసీతారాం మంజనేయ ఆలయంలో బుధవారం మహిళా భక్తులు సామూహిక విష్ణు సహస్రనామాన్ని పఠిస్తూ చేతితో అక్షింతలను సేకరించారు. వీటిని భద్రాచలం తరలిస్తామని పేర్కొన్నారు.

## టీఎన్‌జీవోస్ డైరీ ఆవిష్కరణ

మహబూబాబాద్, ఫిబ్రవరి 7: టీఎన్‌జీవోస్ డైరీని బుధవారం కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా అధ్యక్షుడు వడ్డేబోయిన శ్రీనివాస్‌తో కలిసి ఆవిష్కరించారు. కోశాధికారి మైస రోహిత్, వైస్ ప్రెసిడెంట్ ఉషారాణి, ఎన్.భాస్కర్, పబ్లిసిటీ సెక్రటరీ సోమని, శ్రీపాక సురేశ్, రాజ్యలక్ష్మి, రంజిత్, వెంకటేశ్వర్లు, సాబీర్, గణేశ్, ముజాహిద్, అవినాశ్, ఫయాజ్ పాల్గొన్నారు.

## మాతా రమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 7 : యువత మాతా రమాబాయి అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయసంఘం రాష్ట్ర కార్యదర్శ